ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -202 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 18 మే 2025




# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

## కర్నూలులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి

-175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు

సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం

-కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియ

కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





**కర్నూలు,మే17, ఆంధ్రప్రగతి:** ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నారు.

మిగతాది 2లో...

## విదేశాలకు వెళ్లి బ్రీఫింగ్‌చేయనున్న ఎంపీల బృందాలు



విదేశాలకు వెళ్లి బ్రీఫింగ్‌చేయనున్న ఏడు ఎంపీల బృందాలు

పాక్ ఉగ్ర కుట్రలపై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందాలు

పది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్న ఏడు అఖిలపక్ష బృందాలు

కేంద్రం ప్రకటించిన టీమ్ లీడర్లలో కాంగ్రెస్ నుంచి శశిథరూర్

**దిలీమే17, ఆంధ్రప్రగతి:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ వైఖరిని ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లేందుకు భారత ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, వివిధ దేశాలకు పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలను పంపాలని నిర్ణయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ఉగ్ర కుట్రలను, వాటిని ఎదుర్కోవడానికి భారత్ తీసుకుంటున్న చర్యలను అంతర్జాతీయ సమాజానికి వివరించనున్నాయి.
పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏడు అఖిలపక్ష ప్రతినిధి బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు పార్లమెంటు సభ్యుల పేర్లను ఈరోజు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌తో పాటు, రవిశంకర్ ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ), సంజయ్ కుమార్ ఝా (జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ - ఎస్పీ), శ్రీకాంత్ షిండే (శివసేన) ఈ జాబితాలో ఉన్నారు.

మిగతాది 2లో...

## ఈ నెల 20 వరకు రిమాండ్

మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి జూన్ 20 వరకు జ్యుడీషియల్ కస్టడీ

విజయవాడ ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు

ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్ట్ చేసిన సీఐడీ




# మహిళలే దేశానికి ఆదర్శం

## వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్

అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం

కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం




**హైదరాబాద్,మే17, ఆంధ్రప్రగతి:-**మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు.

మిగతాది 2లో...

## పాక్‌కు గూఢచర్యం

### : ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్




భారత సైనిక రహస్యాలు చేరవేసినట్లు ఆరోపణ

గతేడాది పాక్ హైకమిషన్ ఇఫ్తార్ విందు వీడియో వైరల్

పాక్ వీసా కోసం అధికారులను కోరిన వైనం

పాక్ అధికారితో సన్నిహిత సంబంధాలు

పాక్ వెళ్లి నిఘా అధికారులను కలిసినట్లు ఒప్పుకోలు



## నేడే పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగం

పీఎస్ఎల్వీ శిఖరభాగంలో సిద్ధంగా రీశాట్-1బీ ఉపగ్రహం

ప్రయోగ వేదిక పై పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్

2లో

## దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం

### : జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్

ఆపరేషన్ సిందూర్: కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు

పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరమన్న రాహుల్

జైశంకర్ వ్యాఖ్యల వీడియోను ప్రస్తావించిన కాంగ్రెస్ నేత

రాహుల్ ఆరోపణలను ఖండించిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో

జైశంకర్ అలా అనలేదని, తప్పుగా ఉటంకించారని పీఐబీ స్పష్టీకరణ





## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్...

ఇటీవల అమరావతి వచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీ వచ్చి నన్ను ఎందుకు కలవడంలేదు అంటూ లోకేశ్ పై చిరుకోపం

కుటుంబ సమేతంగా వెళ్లి మోదీని కలిసిన లోకేశ్

**ఢిల్లీ మే17, ఆంధ్రప్రగతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

మిగతాది 2లో...

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు



(మొదటి పేజి తరువాయి)
ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త




నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం

## : జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్

**దిల్లీ మే17, ఆంధ్రప్రగతి:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద స్థావరాలపై దాడికి ముందు పాకిస్థాన్‌కు సమాచారం అందించడం నేరమని ఆయన ఆరోపించారు. ఈ చర్యకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన



ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఈ చర్య గురించి తెలియజేసిందని బహిరంగంగా అంగీకరించారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత వైమానిక దళం ఎన్ని విమానాలను నష్టపోయిందో అని ఆయన నిలదీశారు."మన దాడి ప్రారంభంలోనే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం ఒక నేరం. కేంద్ర ప్రభుత్వం అలా చేసిందని విదేశాంగ మంత్రి బహిరంగంగానే ఒప్పుకున్నారు. దీనికి ఎవరు అధికారం ఇచ్చారు? దీని ఫలితంగా మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రశ్నించారు.
ఈ పోస్టుతో పాటు, జైశంకర్‌కు సంబంధించిన ఒక పాత వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఆ వీడియోలో జైశంకర్, "ఆపరేషన్ ప్రారంభంలోనే మేం పాకిస్థాన్‌కు ఒక సందేశం పంపాం, 'మేము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నాం, మీ సైన్యంపై కాదు' అని చెప్పాం. కాబట్టి ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండే అవకాశం సైన్యానికి ఉంది. వాళ్లు ఆ మంచి సూచనను పట్టించుకోలేదు" అని చెప్పినట్లుగా ఉంది.అయితే, ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత్ పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చిందని జైశంకర్ చెప్పారన్న వాదనలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తోసిపుచ్చింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టులో, మంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన మాటలను తప్పుగా ఉటంకిస్తున్నారని స్పష్టం చేసింది.

# విదేశాలకు వెళ్లి బ్రీఫింగ్‌చేయనున్న ఎంపీల బృందాలు

(మొదటి పేజి తరువాయి)
ఈ ఎంపీల నేతృత్వంలోని ఏడు బృందాలు, మే 22న విదేశీ పర్యటనకు బయలుదేరి, పది రోజుల వ్యవధిలో ఐదు దేశాలను సందర్శించనున్నాయి. జూన్ మొదటి వారంలో ఈ బృందాలు తిరిగి వస్తాయని సమాచారం. ఈ పర్యటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే సభ్యులను ఎంపిక చేసింది.
ఈ ప్రతినిధి బృందాలు ప్రధానంగా ఐదు కీలక అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నాయి:
1. "ఆపరేషన్ సిందూర్" చేపట్టడానికి దారితీసిన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు.
2. పాకిస్థాన్ బెదిరింపులకు ప్రతిగా భారత్ "ఆపరేషన్ సిందూర్"ను ఎలా సమర్థవంతంగా నిర్వహించిందో తెలియజేయడం.
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే కఠిన చర్యలపై స్పష్టత ఇవ్వడం.
4. "ఆపరేషన్ సిందూర్" సమయంలో కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, సాధారణ పౌరులకు ఎలాంటి హాని జరగలేదని స్పష్టం చేయడం.
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడంలో పాకిస్థాన్ దీర్ఘకాలంగా అనుసరిస్తున్న విధానాన్ని, దాని వల్ల ప్రపంచ దేశాలకు పొంచి ఉన్న ముప్పును ఆధారాలతో సహా వివరించడం.

# ఈ నెల 20 వరకు రిమాండ్

## ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి జూన్ 20 వరకు జ్యుడీషియల్ కస్టడీ

**మే17, ఆంధ్రప్రగతి:**
ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలకు విజయవాడలోని ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఈ కేసులో ఏ31 నిందితుడిగా ఉన్న సీఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, ఏ32 నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలకు ఈ నెల 20వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.శుక్రవారం రాత్రి సీఐడీ అధికారులు వీరిద్దరినీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం వారిని నేడు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, నిందితులిద్దరికీ రిమాండ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు.
ఈ మద్యం కుంభకోణం కేసులో రాష్ట్ర నేరపరిశోధన విభాగం (సీఐడీ) దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు మొత్తం ఏడుగురు వ్యక్తులను సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. గతంలో రాజ్ కసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేయగా, తాజాగా ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల అరెస్టుతో ఈ సంఖ్య ఏడుకు చేరింది. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు, ఈ కుంభకోణంలో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు అత్యంత కీలకమైన పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. వారి పాత్రపై మరింత లోతుగా విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.

# మహిళలే దేశానికి ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)
సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్...

(మొదటి పేజి తరువాయి)
శనివారం సాయంత్రం నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశం ప్రధానమంత్రి ఆహ్వానం మేరకే జరిగినట్లు తెలుస్తోంది.కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో



పర్యటించిన విషయం విదితమే. ఆ పర్యటన సందర్భంగా, నారా లోకేశ్‌ను ఢిల్లీ వచ్చి తనను కలవాల్సిందిగా ప్రధాని సూచించారు. ఈ నేపథ్యంలోనే, లోకేశ్ ఇవాళ తన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ, లోకేశ్ దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుమారుడు, చిన్నారి దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. కుటుంబపరమైన విషయాలతో పాటు, ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు కూడా వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# అరెస్ట్‌ల వెనక కుట్ర కోణం

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక

గుంటూరు,**మే17, ఆంధ్రప్రగతి:**ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది..



కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు.. అందుకే ఈ అక్రమ అరెస్ట్‌లు అంటూ ఆరోపణలు గుప్పించారు.

# సైనికులకు సెల్యూట్

## తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్**మే17, ఆంధ్రప్రగతి:**పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు

# పాక్‌కు గూఢచర్యం: ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్

**దిల్లీ మే17, ఆంధ్రప్రగతి:**
భారత సైనిక రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేసిందన్న తీవ్ర ఆరోపణలపై ప్రముఖ ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న 33 ఏళ్ల జ్యోతి, గతంలో పాకిస్థాన్ హైకమిషన్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై, ఆ దేశంపై అమితమైన ఆసక్తిని కనబరిచిన వీడియో ఇప్పుడు కీలకంగా మారింది. ఆ వీడియోలోని సాక్ష్యాధారాలే ఈ కేసులో ఆమె మెడకు చుట్టుకున్నాయి. తాజాగా హిసార్‌లో ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు, ఐదు రోజుల పోలీస్ కస్టడీకి తరలించారు.
ఇఫ్తార్ విందులో పాక్ అధికారికి ఆత్మీయ పలకరింపు
గతేడాది మార్చి 30న జ్యోతి మల్హోత్రా తన యూట్యూబ్ ఛానల్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు తాను ఆహ్వానితురాలిగా వెళ్లినట్లు ఆ వీడియోలో ఆమె తెలిపారు. హైకమిషన్ ప్రాంగణంలోకి అడుగుపెడుతూ, అక్కడి అలంకరణను "అద్భుతం" అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ వీడియోలో, గతంలో గూఢచర్యం ఆరోపణలపై భారత్ నుంచి బహిష్కరణకు గురైన పాకిస్థాన్ హైకమిషన్ అధికారి ఎహసాన్-ఉర్-రహీమ్ అలియాస్ డానిష్‌ను ఆమె ఆప్యాయంగా పలకరించడం స్పష్టంగా కనిపిస్తుంది. వారి సంభాషణను బట్టి వారి మధ్య ముందునుంచే మంచి పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. రహీమ్ కూడా జ్యోతిని అక్కడున్న ఇతర అధికారులకు 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానల్ నిర్వాహకురాలిగా పరిచయం చేశారు.
హైకమిషన్‌లోని వాతావరణం గురించి తన వీక్షకులకు వివరిస్తూ, జ్యోతి హిందీ, ఇంగ్లీష్ కలగలిపి, "నేను మాటల్లో చెప్పలేనంతగా ముగ్ధురాలినయ్యాను. చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఎంతగానో ఆశ్చర్యపోయాను" అని వ్యాఖ్యానించారు. రహీమ్, జ్యోతిని తన భార్యకు పరిచయం చేయగా, వారు పరస్పరం పలకరించుకున్నారు. అనంతరం రహీమ్, మార్చి 23న జరుపుకునే పాకిస్థాన్ దినోత్సవం గురించి జ్యోతికి వివరించారు. "ఇంత గొప్ప స్వాగతం, ఏర్పాట్లు చూసి చాలా సంతోషంగా ఉంది" అని జ్యోతి చెప్పగా, "పాకిస్థానీయులు ఇంతే" అని రహీమ్ బదులిచ్చారు. ఈ క్రమంలో జ్యోతి, రహీమ్ దంపతులను హర్యానాలోని హిసార్‌లో ఉన్న తమ గ్రామానికి ఆహ్వానిస్తూ, "మా ఊరి ఆతిథ్యం చూడండి, చాలా బాగుంటుంది" అని అన్నారు. అంతటితో ఆగకుండా, విందులో పాల్గొన్న పలువురిని "మీరు పాకిస్థాన్ వెళ్లారా?" అని అడుగుతూ, వారు అవునని చెప్పినప్పుడల్లా "నేను కూడా వెళ్లాలనుకుంటున్నాను" అంటూ తన కోరికను వెలిబుచ్చారు. మరో యూట్యూబర్‌తో, "ఆశాజనకంగా నాకు వీసా వస్తుంది, మనం కలిసి వెళ్దాం" అని అన్నారు. అక్కడే ఉన్న కొంతమంది చైనా అధికారులను కూడా కలిసి, "నాకు వీసా ఇవ్వండి!" అంటూ చైనా వీసా కోసం కూడా అభ్యర్థించడం గమనార్హం.

# నేడే పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగం



సూళ్లూరుపేట, **మే17, ఆంధ్రప్రగతి:**
పీఎస్ఎల్వీ-సీ 61 ప్రయోగ సన్నాహాలు శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో పూర్తయ్యాయి. శాస్త్రవేత్తలతో షార్ సందడిగా మారింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక మీద రాకెట్ నింగిలోకి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. అంతకుమునుపు పీఎస్ఎల్వీ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ ఫెసిలిటీ (పీఐఎఫ్)లో రాకెట్ నాలుగు దశల అనుసంధాన పనులు పూర్తిచేసి ప్రయోగ వేదిక వద్దకు తరలించి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని అనుసంధానం చేశారు. శనివారం ఉదయం 7:59 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ ఆదివారం ఉదయం వరకు 22 గంటలపాటు కొనసాగనుంది. కౌంట్‌డౌన్ సమయంలోనే రాకెట్‌లోని రెండు, నాలుగు దశల్లో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రీయను శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ ఏర్పాట్లో నిగమ్నమై ఉన్నారు. ప్రయోగ నేపథ్యంలో షార్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్ర మర్గాన కూడా జల్లెడపట్టి గాలిస్తున్నారు. పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఇది 63వ ప్రయోగం కాగా షార్ నుంచి 101 ప్రయోగం కావడం విశేషం. 18 నిమిషాల్లో నిర్ణీత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని రాకెట్ చేరవేస్తుంది.
నాలుగు దశల్లో ..
139 టన్నుల ఘన ఇంధనం గల మొదట దశ భూమికి 69 కి.మీ ఎత్తులోకి 111.64 సెకన్లకు పూర్తవుతుంది. 41 టన్నుల ద్రవ ఇంధనం గల రెండోదశ 264.34 సెకన్లకు 231 కి.మీ ఎత్తులోకి ఉపగ్రహాన్ని తీసుకువెళ్తుంది. మూడో దశలో 7.65 టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. 493 సెకన్లకు 443 కి.మీ ఎత్తులోకి శిఖరభాగాన్ని చేరుస్తుంది. 2.5 టన్నుల ద్రవ ఇంధనం గల నాలుగో దశ 503.40 సెకన్లకు ప్రారంభమై 1012.24 సెకన్లకు 533 కి.మీ ఎత్తులోకి చేరుతుంది. 1059.24 సెకన్లకు 530 కి.మీ ఎత్తులో నిర్ణీత కక్ష్యలోకి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని చేరవేస్తుంది. ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన వెంటనే భూ కేంద్రాలకు సంకేతాలు అందుతాయి.

# చాబోలులో స్వచ్ఛ ఆంధ్ర ఎక్కడా..

## పారిశుద్ధం పట్టించుకోని పంచాయతీ అధికారులు..!

**-ఓ కళ్యాణ మండపం మురుగునీరు ఎక్కడికి పోతున్నాయి.?**

**-ప్రజలు త్రాగు నీటి బోరుకు వెళుతున్నా యా.?**

**-గ్రామ పారిశుధ్యం పట్టించుకొని పంచాయతీ అధికారులు**

**-అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించండి.**

**-అనారోగ్యాల పాలవుతున్నారని మహిళల ఆవేదన.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:** రాష్ట్రంలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో పరిసరాలు శుభ్రం చేయాలని నేతలు చెప్పుకొస్తున్నారు. ఒకటో రెండో ప్రాంతాల్లో మినహాయించి ఎక్కడా సరిగా అమలు కావడం లేదు.కేవలం కొన్ని కార్యాలయాల్లో ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారే తప్ప బాధ్యతగా వ్యవహరించడం లేదని తెలుస్తోంది.ఈ నేపద్యం లోనే నంద్యాల మండలం చాబోలు గ్రామంలో ఇటీవల ఒక కళ్యాణ్ మండపం ఏర్పాటు అయింది.కళ్యాణ్ మండపం నుంచి వచ్చే మురుగు నీరు సమీపంలో ఉన్న బోరు ప్రాంతాల్లో ప్రవహించడంతో బోరు నీరు కలుషితం అవుతుందని కొందరు మహిళలు వాపోతున్నారు.గ్రామంలో పంచాయతీ అధికారులకు చెప్పినా పలితం లేదని ఆరోపిస్తున్నారు.గ్రామంలో కాల్వల దుస్తితి చెప్పనలవి కాదని పేర్కొంటున్నారు.అధికారులు ఇప్పటికైనా కళ్యాణ మండపం నుంచి మురుగునీరు వస్తున్నాయో లేదో విచారణ చేపట్టండి.కాల్వలు శుభ్రం చేయండి.బోరు ఉన్న ప్రాంతాలను పరిశీలించి ,ప్రజలు అనారోగ్యాల భారిన పడకుండా చూడాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.












# చలో విజయవాడ గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప

**-ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:** స్థానిక జిల్లా కార్యాలయం లో రాష్ట్ర కౌన్సిల్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జూన్ 5న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు,రాయితీలు, పి ఆర్ సి గురించి చర్చించి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి నంద్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు శ్రీహరి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, జగదీశ్వరప్ప, విజయలక్ష్మి, డేవిడ్ సుందరం, సిటీ అధ్యక్షులు సత్యం, సహ అధ్యక్షులు వెంకట శివన్న, సిటీ కోశాధికారి వెంకట చక్రధర్, ఉపాధ్యక్షులు ఏసురత్నం, సంయుక్త కార్యదర్శి ఖుష్నూర్, సిటీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ సభ్యులు గంగాధర్ గౌడ్, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె మే 17:**ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు బనగానపల్లె జిఎం టాకీస్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికులకు స్వయంగా మంచినీరు పంపిణీ చేసిన మంత్రి. మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు నేడు ప్రజలతో కలిసి బనగానపల్లెలో స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని నిర్వహించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చనే ఆలోచనతో బనగానపల్లె ప్రాంతీయ వెటర్నరీ ఆస్పత్రి ఆవరణలో కొబ్బరి మొక్కలు మంత్రి బీ సీ జనార్ధన్ రెడ్డి నాటారు.

# వ్యక్ఫ్ సవరణ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి.

**-స్టేట్ కో కన్వీనర్ సయ్యద్ జాకీర్ అహ్మద్ రశాది.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:**

నంద్యాల సాయిబాబా నగర్ లోని కు బ్రా మసీదు నందు నంద్యాల మజిలీసుల్ ఉలామా వల్ ఆయమ్మ నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని ఇమాముల సంఘం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్లిం పర్సనల్ లో బోర్డు స్టేట్ కో కన్వీనర్ సయ్యద్ జాకీర్ అహ్మద్ ,నంద్యాల జిల్లా ఇ మాముల సంఘం అధ్యక్షులు అంజాద్ భాష సిద్ధికి మౌలానా మహబూబ్బాషా మౌలానా అబ్దుల్ అదీ మౌలానా అబ్దుల్ మజీద్ అమీర్ జమాతే రఫీ

మహమ్మద్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందు ముస్లిం సమస్యలపై ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకునేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈనెల 25వ తేదీ నిర్వహించే హ్యూమన్ చైన్ నిరసన కార్యక్రమాన్ని ముస్లింలు జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు నుంచి బయటికి వచ్చి శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఇమాముల సంఘం మరియు మసీదు కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు కేంద్ర ప్రభుత్వం బిల్లు వెనక్కి తీసుకునేంత వరకు ఉద్యమం ఆగదని అన్నారు కార్యక్రమం నందు నంద్యాల జిల్లా ప్రాంతంలోని మసీదుల ఇమాములు మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో చేతుల మీదుగా తార్పల్లిన్లు , బెడ్ షీట్లు పంపిణీ.






**ఆంధ్ర ప్రగతి డోన్ మే 17:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డోన్ మండలం సబ్ బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక గౌరవ మండల తహసిల్దారు మరియు రెడ్ క్రాస్ డోన్ ప్రెసిడెంట్ శ్రీమతి నాగమణి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందని డోన్ రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు బాలసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సురేంద్రలు పాల్గొనగా డోన్ మండల రెడ్ క్రాస్ నూతన కమిటీ చైర్మన్గా కె .వెంకటేశ్వర్లు, సెక్రటరీగా ఖాజా హుస్సేన్ భాష, ట్రెజరర్ గా మల్లికార్జున ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కమిటీకి బాలసుబ్బయ్య, కృష్ణమూర్తి గౌరవ సలహాదారులుగా వ్యవహరిస్తారని, అంతోని మేరీ, మహమ్మద్ రఫీ, రమణయ్య, రంగస్వామి, చంద్రశేఖర్, విష్ణు , మౌలాలి, గురునాథు తదితరులు కార్యవర్గ సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా సంచార జాతులైన బుడగ జంగాల వారికి దాదాపు పది కుటుంబాలకు వారి గుడిసెలకు అవసరమయ్యే ఎంతో విలువయే టార్పలిన్ పట్టాలు, బెడ్ షీట్లు రెడ్ క్రాస్ మండల ప్రెసిడెంట్ తాసిల్దార్ నాగమణి, చైర్మన్ దస్తగిరి పర్ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు.డోన్ మండల రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు తాసిల్దార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా ప్రజలకు విస్తృత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతి పాఠశాల కళాశాలలో రక్తదానం పైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని, సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ డిజాస్టర్ లాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, డోన్ మండల రెడ్ క్రాస్ కు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నూతన చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా కమిటీ సహకారంతో, సీనియర్ సభ్యుల సహకారంతో డోన్ మండలంలో ప్రజలకు చేరువయ్యేలా రేడ్ క్రాస్ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు, ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 17:**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మౌలాలి స్వామి దర్గా వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేసి, గ్రామంలోని పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం సచివాలయం 1 వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో మహానంది రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమ గృహాలను, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో వాడి పడే సిన వస్తువులను ఉంచుకోరాదన్నారు. నిల్వ నీరు లేకుం డా చూసుకోవాలన్నారు.వేసవిలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు, గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. వడదెబ్బ తగలకుండా నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్ తాగాలన్నారు.ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికి రాకూడదని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని, షాపుల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యవద్దన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, సచివాలయ సిబ్బంది మల్లికార్జున, లింగమయ్య, వెంకటేశ్వర్లు, బుక్కీపర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్







**ఆంధ్రప్రగతి నంద్యాల మే 17:** ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ షాదికాన పక్కన ఉన్న ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు నేడు ప్రజలతో కలిసి నంద్యాలలో స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చనే ఆలోచనతో నంద్యాల ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఎండ ఎక్కువ ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీలైతే తప్ప ప్రజలు బయటికి రావద్దన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్



రెడ్డి, ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా, టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య, గోవింద నాయుడు, పబ్బతి వేణు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, మున్సిపల్ ఎంఈ గుర్రప్ప , ఏఈ లు, డిఇ లు మరియు మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ దేశ రక్షణ ఈ సాంస్కృతితోనే ముడిపడి ఉన్నది.

**-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**





**ఆంధ్ర ప్రగతి ఆలూరు మే 17:**మన పురాణ ఇతిహాసాలు ధర్మానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చాయో దేశ భక్తి, దేశ రక్షణ, ఈదేశం పట్ల మనం నడుచుకోవలసిన విధివిధానాలను ఘంటాపదంగా నొక్కి చెప్పాయని, అందుకే ప్రతి వ్యక్తి పురాణ ఇతిహాసాలను గురించి తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా ఆలూరు మండలం అరికెర గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. అంతకు ముందు ప్రతిరోజు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇ.ఆర్.కె.వి. ప్రసాద్ రావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో నాగరాజాచార్యులు, వేదపండితులు అచ్యుత్, గోపాలచార్యులు, శేషయ్యాచార్యులు, రంగయ్యాచార్యులు,గ్రామ పెద్దలు భీమేశ్ రెడ్డి, మల్లిఖార్జున, తిరుమల రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సహకరించండి.

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 17:**స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కోరారు. డిఆర్ఓ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, సిపిఎం పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, బిజెపి పార్టీ ప్రతినిధి కే.చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి కే శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బూతుల వారీగా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశామని... ఈ మేరకు ఓటర్ల జాబితాలోని డెత్ ఓటర్లు, చేర్పులు, మార్పులు బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 80 సంవత్సరాలు పైబడిన వారికి హెూం ఓటింగ్ ఎలా అవకాశం కల్పిస్తారో, అదే రీతిలో గర్భిణీ స్త్రీలకు కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కోరారు. పురుష, మహిళ ఓటర్లకు కేటాయించిన పోలింగ్ బూతుల్లో కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సిబ్బంది కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలన్నారు. ప్రతి నెల ఒక థీమ్ తో కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా కలెక్టరేట్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన మీద ఎంతగానో ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి సిబ్బంది అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

# ఎమ్మిగనూరులో తిరంగా ర్యాలీ.

**-పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా ఎమ్మిగనూరులోని ప్రధాన రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి ప్రతికారంగా సైనికులు బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందుర్ మన దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, నాయకులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులు చేపట్టండి.

**-కేసీ కెనాల్ కు గుండెకాయ లాంటి గుండ్రవుల ప్రాజెక్టు చేపట్టి పూర్తి చేయండి.**

**-కుంగిన అలగనూరు రిజర్వాయర్ కు వెంటనే మరమ్మత్తులు చేయండి.**

**-గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలి.**

**-నంద్యాల మెడికల్ కళాశాల లోకి ప్రభుత్వ ఆసుపత్రిని మార్చి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం కు వినతి.**

**-పాణ్యం నియోజకవర్గంలో వైసీపీ భూకబ్జాలపై ప్రత్యేక కమిటీ వేసి భాధితులకు న్యాయం చేయండి.**

**-సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మారబోతోంది.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 17:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న బహిరంగ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఉపన్యాసం రాయలసీమ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. సమస్యలు ఇవి వాటిని సీఎం చంద్రబాబు పరిష్కరిస్తేనే ఒక్క పూట అయినా కడుపునిండా తిండి తిన్నంత సంతోషం కలుగుతుందని కుండలు భద్దలు కొట్టినట్లు సమస్య లు సీఎం కు వివరించారు. శనివారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలో స్వర్ణాంధ్ర, స్వచ్చంద్రా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.
ఈ బహిరంగ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విజనరీ లీడర్ మా సీఎం చంద్రబాబు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 చేపట్టిన ఫలితాలు ప్రస్తుతం అనుభవిస్తున్నామని, మరో మారు ముందు చూపుతో విజన్ 2047 ను సీఎం చంద్రబాబు చేపట్టారని, మంచి సంకల్పంతో చేపట్టిన విజన్ 2047 విజయవంతం అవుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో వెయ్యి రూపాయల పెన్షన్ పెంపుకు ఇదేళ్ళ సమయం పట్టిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే అర్హులైన వృద్ధులు, వితంతు మహిళలకు రూ 4 వేలు పెన్షన్, దివ్యాంగులకు రూ. 6 వేలు, దీర్ఘకాళిక రోగులకు రూ. 10 వేల పెన్షన్ పెంచి ప్రతి నెల ఒకటవ తేదీననే వారి తలుపు కొట్టి పెన్షన్ అందిస్తున్న ఘనత చంద్రబాబు కే దక్కుతుందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.గత వైసీపీ పాలన రాయలసీమను రాళ్ళ సీమగా చేసిందని, సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రజల కష్టాలు తొలగించేందుకు తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు చేపట్టారాని, కేసి కెనాల్ కు గుండెకాయాలాంటి గుండ్రవుల రిజర్వాయర్ చేపట్టి కర్నూలు, కడప జిల్లా లో సుమారు 2 లక్షల 67 వేల ఎకరాల ఆయకత్తును కాపాడాలని, కుంగిన అలగనూరు రిజర్వాయర్ కు నిధులు కేటాయించి నీరు నిల్వ చేయాలని, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ల కట్ట లకు రాతి కట్టడం ( రివిట్ మెంట్) కుంగడం వల్ల పూర్తి స్థాయిలో నీరు నిలుకుకోలేని పరిస్థితి ఉందని, వాటి మరమ్మత్తులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విన్నవించారు. మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ చొరవతో నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని 50 పడకల నుంచి 450 పడకల ఆసుపత్రి గా మీరు సీఎం ఉన్న సమయంలో నే చేశారు సార్, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలోకి జిల్లా స్థాయి ఆసుపత్రి ని చేర్చి జిల్లా ప్రజలకు ఆధునిక, కార్పొరేట్ వైద్యం అందించాలని సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. కల్లూరు ప్రజలు హంద్రీ నది దాటేందుకు కొత్త వంతెన మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగం అన్న మంత్రి నారా లోకేష్ మాట ప్రకారం ఎన్నో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, మెగా డి ఎస్సీ హామీ నెరవేరుస్తున్న ఘనత సీఎం గా మీకే దక్కుతుందని, మహిళలు తమ సొంత కాళ్ళ పై నిలిచి కుటుంబాలను పోసిస్తున్నారంటే సీఎం గా మీరు మహిళలకు ఇచ్చిన భరోసా నే అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి చంద్రబాబు కు వివరిస్తూ నంద్యాల జిల్లా తో పాటు రాయలసీమ సమస్యలు సీఎం దృష్టికీ తీసుకెళ్లి ఎంపీ శబరి ఉపన్యాసం అదుర్స్ అనిపించేలా ప్రశంగించారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం తిరోగమనం వైపు.

**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష,**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తి కావస్తున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభివృద్ధి చేయడం మరిచారని, రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తుందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష విమర్శించారు. శనివారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించి రాష్ట్రంలో కూటమి పాలనలో చేస్తున్న



ఆరాచకాలను, దౌర్జన్యాలు, రెడ్ బుక్ రాజకీయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తున్నా రాష్ట్రం అభివృద్ధిలో కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు వెళలేదని, అభివృద్ధి ఎక్కడా కనరాదలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల ఊసేలేదని, వాటిని అమలు చేయాలని మాట్లాడిన నాయకులను, కార్యకర్తలను జైలోకి నెట్టడమే కూటమి ప్రభుత్వం తమ పనిగా చేస్తున్నదన్నారు . ఇది ప్రజాస్వామ్యంలో కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని పేర్కొన్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం మరియు ఆనేక సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు అనుభవం ఎక్కడికి పోయిందని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు అనేక విషయాలను తెరలేపి వాటితో కాలం వెళబుచ్చారని ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నిబద్ధతతో పనిచేసిన ఐపీఎస్ మరియు ఐఏఎస్ అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ వారిని నిర్ధాక్షిణ్యంగా ఆరెస్ట్ చేయడం దుర్మార్ధమైన చర్యలని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా గ్రూప్-1 అధికారులను కూడా కూటమి ప్రభుత్వం వదలట్లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ఉండే వారిని జైల్లో పెట్టడం పనిగా చేసుకున్నారని, వైసీపీ నాయకులపై అనేక చోట్ల కేసులు బనాయిస్తూ బెయిల్ వచ్చిన వెంటనే మరోచోట ఆరెస్టుకు పాల్పడుతూ మానసికంగా, శారీకరంగా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సోషల్ మీడియా సైనికులపై కక్షసాధింపు చర్యలను అరెస్టను చేయడం సరికాదన్నారు. లిక్కర్ స్కాంలలో ఆరెస్టు చేయడం ఇబ్బందులకు గురిచేయడం ఆప్రజాస్వామిక చర్యలన్నారు. కూటమి ప్రభుత్వంలో మద్యం వ్యాపారంలో అనేక రకాలైన ఆక్రమాలకు పాల్పడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో లిక్కర్స్ స్కాం లంటూ తప్పుడు ఆరోపణలు చేయడం ఆరెస్టు చేయడం తగదన్నారు. ఇటువంటి చర్యలను చేస్తున్న కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారో తెలియాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. నిజం గెలుస్తుందని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నాయకులు కృషిచేయాలని హిత వుపలికారు. సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వైఎస్సార్సిపి డిస్ట్రిక్ట్ స్పోక్స్ పర్సన్ అనిల్ అమృత రాజ్, కౌన్సిలర్స్ బషీద్,మజీద్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం వరద రక్షణ గోడల నిధుల దుర్వినియోగం పై తక్షణమే విచారణ చేపట్టాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద రక్షణ గోడ నిధులు ఏమైనవి విచారణ జరిపించి ఆ నిధులతో చామకాలువ కుందనది మద్దిలేరు వాగు వెంట వరద రక్షణ గోడ పున ప్రారంభించండి అని డిమాండ్ చేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి ఎస్ మస్తానోలి డిమాండ్ చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా వరదలు వచ్చిన సందర్భంలో నంద్యాలలో విపరీతంగా వరదలు వచ్చి మునిగిపోయే ప్రమాదం ఉన్న సమయములో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా మోహన్ రెడ్డి పర్యటనకు వచ్చిన సందర్భంలో సిపిఎం ఆధ్వర్యంలో వరదల నివారణకు శాశ్వత పరిష్కారము చేయండి అని విజ్ఞాపన పత్రము ఇవ్వడం జరిగినది. అప్పుడు రాజశేఖర్ రెడ్డి వరద రక్షణ కూడా నిర్మాణం కొరకు 100 కోట్ల నిధులు మంజూరు చేసినారు అప్పుడు ఎమ్మెల్యే శిల్పా మోహన్ రెడ్డి ఉన్నారు.
చమకాలువ కుందూ నది మద్దిలేరు వాగు వెంట నంద్యాలలో ఎన్జీవో కాలనీ సిపిఎం ఆఫీస్ ఏరియా దేవనగర్ సలీం నగర్ నంద్యాల హరిజన పేట బయటిపేట నడిగడ్డ ప్రాంతాలు మునిగిపోకుండా కాపాడవచ్చు అని వరద రక్షణ గోడ నిర్మాణము ప్రారంభించారు. అయితే అప్పటి ఎమ్మెల్యే శిల్పా మోహన్ రెడ్డి చామకాలువ విశ్వ నగర్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి బిల్డింగులు కట్టడం వలన అడ్డు వచ్చినదని అప్పటి కేసీ కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమావేశంలో తెలియజేశారు శిల్పా మోహన్ రెడ్డి వెంటనే ఆయన పై దుర్భాసులాడి నందున ఆయన ట్రాన్స్ఫర్ వెళ్ళిపోయినారు. అప్పటినుండి పని ఆగిపోయినది రోశయ్య మరియు కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రులుగా ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యే శిల్పా మోహన్ రెడ్డి ఉన్నారు కానీ అప్పుడు వరదలు వచ్చినా వరద రక్షణ గోడ పునః ప్రారంభం కాలేదు ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగినది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అయినారు. అప్పుడు వైసీపీ నుండి ఎమ్మెల్యేగా భూమా నాగిరెడ్డి ఉన్నారు. ఆ సమయంలో సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మస్తాన్వలి డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్ అరుణ్ హుసేని 72 గంటల దీక్షలు చేయడం జరిగినది భూమా నాగిరెడ్డి శిబిరాన్ని సందర్శించి వరద రక్షణ గోడ నిధులు విచారణ జరిపించి ప్రారంభిస్తామన్నారు. తెలుగ్ధంగా ఎస్ఆర్బిసి కేసీ కెనాల్ అధికారులతో సమావేశం వేసి నిధులు తెలుగు గంగ నిధులలో జమ చేయబడినవని తేల్చినారు పని ప్రారంభిస్తామన్నారు. 72 గంటల దీక్షలో మంచినీరు మాత్రమే తీసుకుని ఎటువంటి ఆహారం లేకుండా చేయడం వలన నంద్యాలలో అన్ని వర్గాల ప్రజల్లో మంచి స్పందన రావడం జరిగింది ఈ దీక్షలను సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు అలాగే 72 గంటల తర్వాత నిమ్మరసం నుంచి ముగింపు చేశారు. ఆ తర్వాత నాగిరెడ్డి చనిపోయినారు భూమా బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యే అయినారు అయినా జరగలేదు
మరల సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మస్తాన్వలి డివిజన్ నాయకులు సద్దాం హుస్సేన్ నర్సింహ 48 గంటల దీక్షలు ఎటువంటి ఆహారం లేకుండా వర్షంలో ఉండి తడుచుకుంటూ చేయడం జరిగింది అప్పుడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు శిబిరాన్ని సందర్శించి పరిష్కారం కాకపోతే నంద్యాల బంధువు పిలుపు ఇవ్వండి అని తెలిపినారు అప్పుడు కూడా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మాజీ ఎంపీ కేంద్రమంత్రి శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ నుండి టిడిపిలో ఉన్నారు ఎమ్మెల్యే అయినా టిడిపి ప్రభుత్వం పొయ్యి వైసిపి ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా నంద్యాలకు వచ్చిన సందర్భంలో మున్సిపల్ ఆఫీసులో విజ్ఞాన పత్రము సమర్పిస్తూ మీ తండ్రి నిధులు మంజూరు చేసినారు. ఆ నిధులు దుర్వినియోగం అవుతున్నవి వెంటనే వరద రక్షణ కూడా పునః ప్రారంభించుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేయగా అదే సమావేశంలో కలెక్టర్లకు ఇంజనీర్లకు ఆదేశాలు ఇచ్చారు. కానీ అప్పుడు జరగలేదు ఆ తరువాత ఎమ్మెల్యే రవి కిషోర్ రెడ్డి నీ నిరంతరం ప్రశ్నించగా ఎమ్మెల్యే గా రవి కిషోర్ రెడ్డి ఎక్కువ నిధులు మంజూరు సీఎం ద్వారా చేయించినారు.
కుందూ నది బ్రిడ్జితోపాటు సంత జుట్టు నుండి కోయిలకుంట్ల వరకు బ్రిడ్జిలు నిర్మిస్తూ మద్దిలేరు వాగు చామకాలవ కుందూ నది బిజిలి వెంట పని ప్రారంభమైనది కానీ తొగిడి చెడు వద్ద రైతులకు భూముల నష్టపరిహారము అదనంగా చెల్లించాలని కోర్టుకు వెళ్లడం వల్ల పని ఆగిపోయినది అప్పటినుండి ఇప్పటివరకు ఎటువంటి పనులు జరగలేదు కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ నిధులు ఏమైనదో విచారణ జరిపించి వెంటనే వరద రక్షణ గోడ పునః పునః ప్రారంభించాలని సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి డిమాండ్ చేశారు. ఆనాటి నుండి నేటివరకు ముఖ్యమంత్రులు నలుగురు మారినారు అందులో మీరు కూడా ఉన్నారు మరలా ఐదో ముఖ్యమంత్రిగా మీరు ఉన్నారు ఇప్పటికైనా ప్రారంభించి నంద్యాల ప్రజల ప్రాణాలను కాపాడాలని లేనియెడల వర్షాలు అధికంగా వచ్చినప్పుడు నంద్యాల మునిగిపోయి మీ ప్రభుత్వానికి మీ మంత్రి ఫారుక్ గారికి తీవ్రంగా విమర్శిస్తూ పోరాటం చేయక తప్పదు అందుకు మీరు బాధ్యత వహించవలసి ఉంటుంది మీ ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాము అని మస్తాన్వలి తెలిపారు.

## ఎన్టీఆర్ షాదిఖానాను సందర్శించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:**
నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ షాదీ ఖానా ను అభివృద్ధి చేయాలని ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కోరగా ఈరోజు వారు ఎన్టీఆర్ షాది ఖానాను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ షాది ఖానాను తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభించడం జరిగిందని అప్పుడు ఎన్టీఆర్ గుర్తుగా వారి పేరును ఈ షాదీ ఖానాకు పెట్టడం జరిగిందన్నారు . గత ఐదేళ్ల వైసిపి పాలనలో పబ్లిసిటీ పుల్ పనులు నిల్ అనే విధంగా చేశారని అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిందని అందులో భాగంగా ఎన్టీఆర్ షాది ఖానా ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈరోజు ఎన్టీఆర్ షాదీ ఖానా ను సందర్శించడం జరిగిందని అలాగే మున్సిపల్ కమిషనర్ కి మరియు సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా, టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య, గోవింద నాయుడు , పబ్బతి వేణు , టిడిపి 4 వార్డ్ ఇంచార్జ్ మజీద్ , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు , మున్సిపల్ ఎంఈ గురప్ప , బలాకాడమీ రవి , ఏఈ లు, డిఇ ల మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎం కు వినతి పత్రం.

### -ఎం వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న





**ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు మే 17:** రాష్ట్రంలో ప్రతి మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమాన్ని హిందుస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం నాడు కర్నూలు పట్టణంలో కార్యక్రమాన్ని నిర్వహించడానికి వస్తున్న సందర్భంగా ఎష్బి ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న కర్నూల్ ఎయిర్పోర్ట్ (ఓర్వకల్) దగ్గర ముఖ్యమంత్రిని కలిసి వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ పై జరుగుతున్న జాప్యం,వీటిపై వాల్మీకుల్లో ఆందోళన గురించి వివరించిన ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఈ అంశం కేంద్రపరిదిలో ఉన్నందున ఆలస్యం జరుగుతున్నదని కచ్చితంగా కేంద్రంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ సోదరి కపట్రాల బొజ్జమ్మ తో కార్పొరేషన్ నిధులపై పులికొండన్న చర్చించగా బోర్డ్ మీటింగ్లో మాట్లాడి,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతానని వారు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి ని కలిసేందుకు అవకాశం కల్పించి విఐపి పాస్ ఇప్పించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి కి మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర కమిటీ తరుపున కృతజ్ఞతలు అలాగే స్థానిక మంత్రివర్యులకు ధన్యవాదములు తెలిపిన ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్నవారితో పాటు ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా







**ఆంధ్ర ప్రగతి పాణ్యం/నంద్యాల, మే 17:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం పాణ్యం మార్కెట్ యార్డులో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ శివారెడ్డి, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ మాసం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అనంతరం సమీపంలోని ఇసుక డంప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ హౌసింగ్ లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను ఈ డంప్ ద్వారా అందజేసి వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను పరిశీలిస్తూ ఆర్టీసీ ఆర్ఎంతో సమన్వయం చేసుకొని వీలైనంతవరకూ చలువ పందిళ్ళను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులో తేవాలన్నారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ ప్రయాణికులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చలివేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందజేయాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలిస్తూ ఇంటింటి చెత్త సేకరణ పై ఆరా తీసి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి తయారుచేసే వర్మీ కంపోస్ట్ పై కలెక్టర్ ఆరా తీశారు. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను నిల్వ చేసుకోవడానికి స్థలం కేటాయించాలని సిబ్బంది కలెక్టర్ ను కోరగా అందుకు తగు స్థలాన్ని అన్వేషించాలని తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మరింత మెరుగైన రీతిలో శిక్షణ కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది జనవరి నుండి ప్రతినెలా ఒక థీమ్ తో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. జనవరిలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్ - రిసోర్స్, మార్చి మాసంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ - ప్రమోట్ రీ యూజబుల్, ఏప్రిల్ మాసంలో ఇ-చెక్, ఈ మే మాసంలో "బీట్ ది హీట్" (వేడిని ప్రభావాలను తగ్గించడం) అనే థీమ్ తో కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద షేడ్ నెట్స్, త్రాగు నీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వేడి తీవ్రతను తగ్గించడానికి రూఫ్ టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పాణ్యం మండల కేంద్రంలో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## యోగా, ధ్యానం,మానసిక ప్రశాంతతకు దోహదాం...

### మానసిక ప్రశాంతతో రక్తపోటును అధిగమిద్దాం..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



విజయవాడ**మే17, ఆంధ్రప్రగతి:**
మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యెగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా ఆనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ను చట్టం ముందు నిలబెట్టాలి

### : డొక్కా మాణిక్య వరప్రసాద్



విజయవాడ **మే17, ఆంధ్రప్రగతి:**
ఏపీ లిక్కర్ స్కామ్ రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠను రేపుతోంది. ఈ అంశంపై మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కామ్ లో లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ స్కామ్ వెనకున్న బిగ్ బాస్ ను చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిందని దుయ్యబట్టారు. అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేసే శక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇవ్వాలని వేంకటేశ్వరస్వామి వారిని కోరుకున్నానని చెప్పారు. ఈరోజు ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
లిక్కర్ స్కామ్ లో ఇప్పటి వరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలను తాజాగా అరెస్ట్ చేశారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

## రవాణా కార్యాలయాలను ప్రైవేటీకరణ ఆపాలి.

## -విజయ రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.






**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 17:** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు రవాణాశాఖ కార్యాలయాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ... ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ (ఏటిసి) సెంటర్ లను ఏర్పాటు చేయరాదని,సెన్సార్ ఫిట్నెస్ ట్రాకులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఏపీ ఆటో%ఁ% ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు దూదేకొండ కుమార్ అధ్యక్షతన స్థానిక సూర్జిత్ భవన్ నందు ఆటో కార్మికుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం విజయ రామాంజనేయులు ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి మహమూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రవాణా రంగాన్ని కుదేలు చేసి కార్మికులను కార్పొరేట్ల కింద బానిసలుగా మార్చే విధంగా కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని,రవాణా కార్యాలయాలను ప్రవేటికరణ అడ్డుకోవాలని, నిరుద్యోగులకు లక్షల మందికి స్వయం ఉపాధినిచ్చే ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని కాపాడుకోవాలని రానున్న రోజుల్లో జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని

రవాణా రంగంలో ప్రభుత్వం చేసిన అనేక మార్పులు వల్ల వాహన కార్మికులకు ఇబ్బందులుగా మారాయని అన్నారు, ఇప్పటికే రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, ఆర్టిఏ చలానా రేట్లు,ఫైన్లు, ఈ చలనాలు, సెన్సార్ చలానాలు,గ్రీన్ టాక్స్,రోడ్ టాక్స్ లు,పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల వలన ఈ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం సన్నగిల్లుతుందని వారు అన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేకపోయినా ఆటో కార్మికులు ప్రవేట్ ఫైనాన్సులను ఆశ్రయించి అధిక వడ్డీలను బరాయిస్తూ సమాజానికి సేవ చేయడమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారని గుర్తు చేశారు. అలాంటి సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించి మోటార్ కార్మికుల స్వయం ఉపాధిని దెబ్బతీసి ఓలా ఉబర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పజెప్పాలని మొన్న రోడ్డు భద్రత చట్టం పేరుమీద కార్మికులకు జైలు శిక్ష పడి, లక్షల రూపాయలు ఫైన్లు పడే విధానాలను అనుమతించమే కాకుండా ఇప్పుడు ఆర్టిఏ కార్యాలయాలను ప్రైవేటు వారికి అప్పజెప్పడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఉందని అన్నారు.ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి ఓట్లు వేయించి కొని గెలుపొందిన కూటమి ప్రభుత్వం ఓటు వేసి గెలిపించిన ప్రజా కార్మికుల పక్షాన ఉన్నదా లేక లేక కార్పొరేట్ల వైపు ఉన్నదా వివరించాలని వారు డిమాండ్ చేశారు. పేదల పక్షాన కార్మికుల పక్షాన ఉంటే తక్షణమే ప్రైవేటీకరణ ఏ టి సి సెంటర్ల విధానాలను రద్దుచేసి, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేదంటే ఆటో యూనియన్ సిఐటియు కార్మిక సంఘంగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు చేపడతామని వారు తెలియజేసారు,ప్రభుత్వము వెంటనే తమ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర నాయకులు త్యాగరాజు రామకృష్ణ బడే భాష నాగరాజు బి.చంద్ర శేఖర్ మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత లో డోన్ డివిజన్ ను అగ్రస్థానంలో నిలుపుదాం.

## -అందరం కలసి కట్టుగా పరిశుభ్ర డోన్ గా మారుద్దాం.

**-డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు. -డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రసాద్ గౌడ్. -డోన్ ఎమ్మార్వో నాగమణి. -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**







**ఆంధ్ర ప్రగతి డోన్ మే17:** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. మే నెల థీమ్ వేడి ప్రభావాలను తగ్గించే అంశాలపై ప్రజలకు అవగాహణ కల్పించి పాతబస్టాండ్ లో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ యొక్క ప్రతిజ్ఞ చేశారు.

డోన్ పురపాలక సంఘం పరిధిలో ప్రతినెల మూడో శనివారం వారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు,

డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, డోన్ ఎమ్మార్వో నాగమణి, సామాజిక కార్యక్రర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ ప్రజలకు ఎండా కాలంపై అవగాహణ కల్పించారు. వీలైనంతవరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలి. కాటన్ దుస్తులు ధరించాలి. ఎండలో తప్పనిసరి తిరగాల్సి వస్తే తలకు టోపీ, కండ్లకు కూలింగ్ గ్లాస్ పెట్టుకోవాలి. ఎండ వేడిమి తట్టుకునేందుకు మజ్జిగ, బత్తాయి, నిమ్మ ,చెరుకు రసం, కొబ్బరి నీళ్లు లాంటివి ఏదో ఒకటి త్రాగుతూ ఉండాలి. వేడికి కూల్ డ్రింక్స్ అస్సలు తాగకపోవడం మంచిది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 వరకు బయట తిరగకుండా ఉండటం మంచిది తగు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు తెలియజేశారు.డోన్ ని పరిశుభ్ర డోన్ పట్టణంగా తీర్చిదిద్దుదామని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. డోన్ అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు డోన్ ఆర్డిఓ కే పి.పి.మహమ్మద్ నరసింహులు,డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రసాద్ గౌడ్, డోన్ ఎమ్మార్వో నాగమణి, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయవద్దని డోన్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో డోన్ పట్టణాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలందరు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగిఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు.నీటిని వృధా చేయకుండ జలసంక్షోభాన్ని అరికట్టాలనిడోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు,డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రసాద్ గౌడ్ , డోన్ ఎమ్మార్వో నాగమణి, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ఎఇ , ఎన్జీవో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, సచివాలయ సిబ్బంది మరియు స్వయం సహాయక బృందాల మహిళలు, వార్డు సెక్రటరీ, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు - అనంతలో తిరంగా ర్యాలీ

## భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల

**అనంతపురం మే17, ఆంధ్రప్రగతి:**

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు.



ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

## రైతులు అవగాహన పెంచుకోవాలి

గుంటూరు, **మే17, ఆంధ్రప్రగతి:** శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చున్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చున్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్ఆర్ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

# తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

## పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం



తిరుపతి, **మే17, ఆంధ్రప్రగతి:** రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట 'గంగమ్మ జాతర'కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

------

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

## కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత

విజయవాడ, **మే17, ఆంధ్రప్రగతి::** వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

## ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభినందనలు



హైదరాబాద్, **మే17, ఆంధ్రప్రగతి:** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

# పిల్లలు ఫ్రీగా మ్యాచ్‌లను చూడొచ్చు..



ప్రస్తుత కాలంలో టెస్ట్ క్రికెట్ పట్ల క్రేజ్ తగ్గిపోతోంది. ఈ ఫార్మాట్‌ను ప్రోత్సహించడానికి అందరూ కొత్త వ్యూహాలను అవలంభిస్తున్నారు. అందుకే ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ప్రైజ్ మనీని రెట్టింపు కంటే ఎక్కువ చేసింది. ఇంతలో ఓ క్రికెట్ బోర్డు టెస్ట్ మ్యాచ్‌ల సమయంలో పిల్లలకు ప్రవేశాన్ని ఉచితంగా కల్పించింది. ఈ కీలక నిర్ణయాన్ని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తీసుకుంది. వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ సందర్భంగా స్టేడియంలోకి పిల్లలకు ప్రవేశం ఉచితం అని క్రికెట్ వెస్టిండీస్(%జఔ×%) వెల్లడించింది.వచ్చే నెలలో ప్రారంభమయ్యే 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను చూడటానికి కరేబియన్‌లోని పిల్లలు ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. క్రికెట్ వెస్టిండీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిస్ డెహ్రింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్, గ్రెనడాలోని గ్రెనడా నేషనల్ స్టేడియం, జమైకాలోని సబీనా పార్క్‌లలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌లకు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.కెన్సింగ్టన్ ఓవల్‌లో 'వెస్టిండీస్ హోమ్-ఫుల్ ఆఫ్ ఎనర్జీ' ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా డెహ్రింగ్ మాట్లాడుతూ.. క్రికెట్ వెస్టిండీస్ కొత్త విధానంలో భాగంగా ఈ చొరవ ప్రారంభించబడిందని అన్నారు. ప్రతి బిడ్డకు టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని క్రికెట్ వెస్టిండీస్ తాము నమ్ముతున్నామన్నారు. కరేబియన్‌లో టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని.. అందుకే ఆ సంవత్సరం మొదటిసారిగా పిల్లలందరూ టెస్ట్ మ్యాచ్‌లను ఉచితంగా చూడగలిగే విధానానని రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. మీకు టికెట్ అవసరం లేదని.. అది మీ హక్కు అంటూ డెహ్రింగ్ పేర్కొన్నారు. అయితే ఎంత వయస్సు వరకు పిల్లలకు ఉచిత ప్రవేశం లభిస్తుందో ఇంకా తెలియరాలేదు.

.........

# నీరజ్ చోప్రాను అభినందించిన ప్రధాని మోడీ






దోహా డైమండ్ లీగ్‌లో భారత 'గోల్డెన్ బాయ్' నీరజ్ చోప్రా శుక్రవారం తొలిసారిగా జావెలిన్‌ను 90 మీటర్లకు మించి విసిరి చరిత్ర సృష్టించాడు. ఫైనల్‌లో తన మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 90.23 మీటర్లు విసిరి తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకున్నాడ. అంతకు ముందు నీరజ్ చోప్రా జూన్ 30, 2022న స్టాక్‌హోం డైమండ్ లీగ్‌లో 89.94 మీటర్లు విసిరాడు. అయినా నీరజ్ చోప్రా రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెబర్ తన చివరి ప్రయత్నంలో 91.06 మీటర్లు విసిరి మొదటి స్థానంలో నిలిచాడు. దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా అద్భుతమైన ప్రదర్శనను కనబరిచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆయనను ప్రశంసించారు. నీరజ్ చోప్రాను అభినందిస్తూ ఎక్స్ వేదికగా ఇలా రాసుకొచ్చారు. "గొప్ప విజయం! దోహా డైమండ్ లీగ్ 2025లో 90 మీటర్ల మార్కును అధిగమించిన తన వ్యక్తిగత అత్యుత్తమ త్రోను సాధించినందుకు నీరజ్ చోప్రాకు అభినందనలు. ఇది అతని అవిశ్రాంత అంకితభావం, క్రమశిక్షణ, అభిరుచి ఫలితం. నీరజ్ ప్రదర్శనతో భారత్ గర్విస్తోంది. " అని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు.

.............



# అభిమానుల జోష్‌పై నీళ్లు



**కోల్‌కతా అవుట్**
**ప్లేఆఫ్స్‌కు మ్యాచ్ దూరంలో బెంగళూరు**
**ఐపీఎల్ పునఃప్రారంభ మ్యాచ్ రద్దు**
**ఏకధాటిగా కురిసిన వర్షం**
**కోహ్లీకి మద్దతుగా తెలుపు జెర్సీల సందడి**

బెంగళూరు: తొమ్మిది రోజుల విరామం తర్వాత.. అభిమానుల సందడి మధ్య ఆరంభం కావాల్సిన ఐపీఎల్‌కు వరుణుడు షాకిచ్చాడు. శనివారం సాయంత్రం నుంచి ఏకధాటిగా వర్షం కురవడంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు-కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్ల మధ్య ఇక్కడ జరగాల్సిన కీలక మ్యాచ్ రద్దయ్యింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్‌ను కేటాయించారు. ఫలితంగా 13 మ్యాచ్‌లాడి 12 పాయింట్లతో ఉన్న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అటు బెంగళూరు 17 పాయింట్లతో పట్టికలో టాప్‌నకు చేరింది. ఈ మ్యాచ్‌లో నెగ్గితే రజత్ పటీదార్ సారథ్యంలోని బెంగళూరు నేరుగా ప్లేఆఫ్సకు వెళ్లేది. అంతకుముందు సాయంత్రం ఆరు గంటల నుంచే భారీ వర్షం ఆరంభమైంది. దీంతో టాస్ కూడా వీలు పడలేదు. అయితే స్థానిక చిన్నస్వామి స్టేడియంలో అత్యాధునిక డ్రైనేజి సిస్టం ఉండడంతో మ్యాచ్‌పై ఆశలు పెట్టుకున్నారు. కాసేపు వర్షం ఆగడంతో మ్యాచ్ నిర్వహణకు వీలుగా మైదానం సిబ్బంది రంగంలోకి దిగారు. కాసేపటికే తిరిగి వాన పుంజుకోవడంతో చేసేదేమీ లేకపోయింది. చివరకు రాత్రి 10.23కి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. ఇదిలావుండగా విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికాక బరిలోకి దిగడం ఇదే తొలిసారి కావడంతో చాలామంది ఫ్యాన్స్ తెలుపు జెర్సీలతో కనిపించారు. తమ అభిమాన క్రికెటర్ ప్రదర్శనను తిలకిద్దామనుకున్న వారికి నిరాశే ఎదురైంది. బెంగళూరు తర్వాతి మ్యాచ్‌ను సొంత మైదానంలోనే ఈనెల 23న సన్‌రైజర్స్‌తో ఆడనుంది. అందులో గెలిస్తే అధికారికంగా ప్లేఆఫ్సకు చేరుతుంది.

# మయాంక్ కెరీర్‌తో ఆట లా



యువ పేసర్ మయాంక్ యాదవ్ క్రికెట్ ప్రవేశం ఓ సంచలనం. బ్యాటర్ల గుండెల్లో గుబులు పుట్టించే వేగంతో బంతులు వేయడం ఈ ఢిల్లీ పేసర్ సొంతం. కానీ తరచూ గాయాల పాలవుతుండడంతో ఈ కుర్ర క్రికెటర్ కెరీరే ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడింది. 2023లో మయాంక్‌ను రూ. 23 లక్షలకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. కానీ గాయంతో ఆ ఏడాది ఐపీఎల్‌లో అతడు ఆడలేకపోయాడు. కోలుకొని 2024 ఐపీఎల్ అరంగ్రేటంలోనే ప్రకంపనలు సృష్టించాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై అతడు 156.7 కి.మీ.వేగంతో బంతి వేసి క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. ఆ సీజన్‌లో అద్భుత బౌలింగ్‌తో వరుసగా రెండు పోటీల్లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. తర్వాత వెన్నుగాయం తిరగబెట్టడంతో లీగ్ మొత్తానికి దూరమయ్యాడు. ఆపై బెంగళూరులోని 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీఓఈ)లో నెలలపాటు నిపుణుల పర్యవేక్షణలో కోలుకొని తిరిగి బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ద్వారా అరంగేట్రం చేశాడు. అయితే ఈ సిరీస్ ముగిసే సరికి మళ్లీ వెన్ను నొప్పి తిరగబెట్టడంతో తిరిగి సీఓఈకి మయాంక్ వెళ్లక తప్పలేదు. చికిత్స తీసుకొని ఈసారి ఐపీఎల్‌లో రెండు మ్యాచ్‌ల్లో ఆడాడో లేదో మళ్లీ అదే వెన్నుగాయానికి లోనయ్యాడు.

పేసర్లకు గాయాలు సహజమే అయినా.. 22 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ ఇలా తరచూ గాయపడడం మన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీలోని స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుల పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి. మయాంక్ మరోసారి గాయపడడం ఈ సందేహాలకు తావిచ్చింది. ఇక..రూ. 11 కోట్లతో రిటెన్షన్ చేసుకున్న మయాంక్‌ను ఈసారి ఐపీఎల్‌లో ఆడించాలని లఖ్‌నవూ బీసీసీఐపై ఒత్తిడి తెచ్చిందా..అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్‌లో బరిలో దిగడానికి ముందు సీఓఈలో మయాంక్ కేవలం 10-12 బౌలింగ్ సెషన్లలోనే పాల్గొన్నట్టు సమాచారం. సుదీర్ఘకాలం బౌలింగ్‌కు దూరంగా ఉన్న పేసర్ సామర్థ్యాన్ని అలా కొన్ని సెషన్లలోనే పరిశీలించి పోటీ క్రికెట్ ఆడేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం సబబు కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు..ఈ సీజన్‌కు లఖ్‌నవూ శిబిరంలో చేరేటప్పటికే అతడి వెన్నులో వాపు ఉన్నట్టు సమాచారం.

# ముంబయిలో ఇకపై టికెట్లు ఎవరిని అడగాలో తెలుసు

## మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్



ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు టీమ్ఇండియా స్టార్ రోహిత్ శర్మ పేరు పెట్టడంపై తోటి క్రికెటర్లు, మాజీలు అతడికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోహిత్?కు అభినందనలు తెలిపాడు. రోహిత్ క్రికెట్?లో సాధించిన విజయాలకు సరైన గుర్తింపు లభించిందని అన్నాడు. అలాగే ఇప్పట్నుంచి టికెట్లు ఎవరిని అడగాలో తనకు తెలుసు అంటూ సరదాగా పేర్కొన్నాడు.'హేయ్ రోహిత్ వాంఖడే స్టేడియంలోని ఈ స్టాండ్స్?కు ఎన్నో సిక్స్‌లు పంపించావు. అందుకే స్టేడియంలో ఈ రోజు నీ పేరిట ఒక స్టాండ్ వచ్చింది. ప్రపంచంలో అత్యుత్తమ స్టేడియాల్లో వాంఖడే ఒకటి. ముంబయి జట్టు, టీమ్ఇండియాకు నువ్వు అందించిన సేవలకు ఇది నీకు దక్కిన రివార్డ్. ఈ గౌరవానికి నువ్వు పూర్తి అర్హుడివి. ఇదే గ్రౌండ్?లో మళ్లీ మళ్లీ ఆడాలని నువ్వు కోరుకుంటావు. నీకు, నీ కుటుంబ సభ్యులకు ఇవి అద్భుతమైన క్షణాలు. ఈ రోహిత్ శర్మ స్టాండ్?లోకి నువ్వు మరెన్నో సిక్స్‌లు పంపించాలని కోరుకుంటున్నా' అని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇక చివర్లో ముంబయిలో తనకు ఎప్పుడైనా టికెట్లు కావాల్సి వస్తే ఎవరిని అడగాలో నాకు తెలుసంటూ అంటూ ద్రవిడ్ ఫన్నీగా అన్నాడు. ఈ వీడియోను ముంబయి ఇండియన్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్?లో షేర్ చేసింది. కాగా, శుక్రవారం వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు అధికారికంగా రోహిత్ శర్మ పేరు పెట్టారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్?గా నిర్వహించింది. ఈ ఈవెంట్?కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు గురునాథ్‌శర్మ, పూర్ణిమ హాజరయ్యారు. సీఎం ఫడణవీస్‌తో కలిసి రోహిత్ తల్లిదండ్రులు ఈ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ తల్లిదండ్రులు, భార్య రితిక ఎమోషన్ అయ్యారు.మరోవైపు, తన పేరుతో ఓ స్టాండ్ ఉన్న స్టేడియంలో మ్యాచ్‌లు ఆడబోతుండడం ప్రత్యేక అనుభూతి అని రోహిత్ అన్నాడు. క్రికెట్ స్టేడియంలో తన పేరిట ఓ స్టాండ్ పెడతారని కలలో కూడా ఊహించలేదని రోహిత్ పేర్కొన్నాడు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





## తండ్రి వల్లే ఇంట్లో నుంచి పారిపోయా

హైదరాబాద్ కు చెందిన విజయ్ వర్మ తన కెరీర్ ను ముందుగా నాటకరంగంలో స్టార్ట్ చేశాడు. ఆ తర్వాత పూణెలోని ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో చేరి, అక్కడ రెండేళ్ల పాటూ యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకుని ఆ తర్వాత అవకాశాల కోసం ముంబై వెళ్లాడు. ముందు షార్ట్ ఫిల్మ్ తో ఇండస్ట్రీలోకి ఎంటరైన విజయ్ వర్మ ఇప్పుడు బాలీవుడ్ కు వెళ్లి అక్కడ సినిమాలు, సిరీస్‌లు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తాను అసలు సినిమాల్లోకి ఎలా వచ్చాడో అనే విషయంపై మాట్లాడాడు విజయ్ వర్మ. సినిమాల్లోకి వెళ్తానని చెప్పినప్పుడు ఇంట్లో వాళ్లు అసలు ఒప్పుకోలేదని, వాళ్లు తనను ఆ విషయంలో ఎంకరేజ్ చేయనందువల్లే ఇంటి నుంచి పారిపోయి బయటకు వచ్చానని విజయ్ వర్మ వెల్లడించాడు. చిన్నప్పట్నుంచి యాక్టర్ ను కావాలని, దాని కోసం ట్రైనింగ్ కచ్చితంగా తీసుకోవాలని అనుకునేవాడినని, కానీ తన ఆలోచన, నిర్ణయం ఇంట్లో వారికి ఏ మాత్రం నచ్చలేదని చెప్పాడు విజయ్ వర్మ. తమ తండ్రి తనతో అంత క్లోజ్ గా ఉండేవారు కాదని, పిల్లలు క్రమశిక్షణగా ఉండాలని ఆయన ఎప్పుడూ చెప్తుంటారని విజయ్ వర్మ తెలిపాడు అందుకే ఎవరికీ తెలియకుండా ఫ్రెండ్స్ నుంచి డబ్బులు అప్పుగా తీసుకుని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు అప్లై చేసుకుని అక్కడ సీట్ వచ్చాక ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చేశానని చెప్పాడు. మామూలుగా ఎవరైనా ఇంట్లో నుంచి బయటికొచ్చేటప్పుడు ఎలాంటి ప్లాన్ చేసుకోరు. బయటికొచ్చాకే ఏం చేయాలా అని ఆలోచిస్తుంటారు. కానీ తాను మాత్రం ముందే అంతా ప్లాన్ చేసుకుని ఆ తర్వాతే ఇల్లు దాటినట్టు వెల్లడించాడు విజయ్ వర్మ. అలా పారిపోయి వచ్చినప్పటికీ, ఇప్పుడు కుటుంబ సభ్యులు తనను చూసి గర్వించే స్థాయికి వచ్చానని, ఇప్పుడు పరిస్థితులన్నీ చక్కబడ్డాయని విజయ్ వర్మ తెలిపాడు. హైదరాబాద్ అయినప్పటికీ సౌత్ సినిమాల్లో నటించకపోవడం గురించి విజయ్ మాట్లాడుతూ, దానికి పెద్దగా కారణాలేమీ లేవని చెప్పాడు. ప్రస్తుతం విజయ్ బాలీవుడ్ సిరీస్‌లు, సినిమాలే చేస్తున్నాడు.




## నయనతారను ఒప్పించేశారు

### చిరు సరసన మరోమారు ఓకే

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు – నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## కమల్ హాసన్ 'థగ్ లైఫ్' అఫిషియల్ ట్రైలర్




ఎన్నో ఏళ్ల తర్వాత అగ్ర నటుడు కమల్ హాసన్, సీనియర్ దర్శకుడు మణిరత్నం కాంబోలో వస్తున్న చిత్రం థగ్ లైఫ్. కమల్ కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మణిరత్నంకు చెందిన మద్రాస్ టాకీస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నేడు ఈ చిత్రం నుంచి అఫిషియల్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. మణిరత్నం స్టయిల్లో కమల్ హాసన్ మార్క్ మిస్ కాకుండా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. సింబు ప్రతినాయక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. మాంచి గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో స్టోరీ అల్లుకున్నట్టు మణిరత్నం హింట్ ఇచ్చాడు. ఇందులో కమల్ హాసన్, సింబు, త్రిష, ఐశ్వర్యలక్ష్మి, అశోక్ సెల్వన్, అభిరామి, జోజు జార్జ్, నాజర్, మహేశ్ మంజ్రేకర్, అలీ ఫజల్ నటించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం థగ్ లైఫ్ చిత్రానికి అదనపు ఆకర్షణ. కాగా, ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ను మే 24న నిర్వహించాలని చిత్రబృందం నిర్ణయించింది.

## అలాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ తప్పవు

మూడేళ్ల ముందు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. ముకుంద సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చిన పూజా తక్కువ కాలంలోనే సౌత్ లోని అగ్ర హీరోలందరితో జత కట్టి స్టార్ హీరోయిన్ గా నిలిచింది. కానీ వరుస ఫ్లాపులు పూజాకు తెలుగులో ఆఫర్లను తగ్గించేశాయి.రాధేశ్యామ్ తర్వాత పూజా కెరీర్ బాగా డల్ అయిపోయింది. ఆ తర్వాత నుంచి పూజా ఏ సినిమా చేసినా ఫ్లాపే అవుతుంది. దీంతో దర్శకనిర్మాతలు ఆమె వెంట పడటం మానేశారు. అయితే రీసెంట్ గా సూర్య హీరోగా కోలీవుడ్ లో పూజా హెగ్డే రెట్రో అనే సినిమా చేసిన సంగతి తెలిసిందే. రెట్రో ప్రమోషన్స్ లో భాగంగా పూజా తాను త్వరలోనే తెలుగులో ఓ లవ్ స్టోరీ చేయబోతున్నట్టు వెల్లడించింది.రెట్రో సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమాను అందరికంటే ఎక్కువగా ఓన్ చేసుకుని మరీ పూజా ప్రమోషన్స్ చేస్తే ఆ సినిమా కూడా అమ్మడి ఆశలపై నీళ్లు చల్లింది. కోలీవుడ్ లోనే సక్సెస్ అవని ఈ సినిమాను తెలుగులో ఎవరూ పెద్దగా పట్టించుకున్నది లేదు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో కలిసి జన నాయగన్ సినిమా చేస్తున్న పూజా ఆ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని చూస్తోంది.జన నాయగన్ హిట్ అయితే పూజాకు మళ్లీ అవకాశాలు వచ్చే ఛాన్సుంది. ఆ సినిమా కూడా అమ్మడికి నిరాశే మిగిలిస్తే ఇక పూజా తన కెరీర్ పై ఆశలు వదులుకోవాల్సిందేననే పరిస్థితికి వస్తుంది. అయితే పూజా చేతిలో ఆఫర్లున్నా లేకపోయినా అమ్మడు ఫిట్‌నెస్, వర్కవుట్స్ విషయంలో మాత్రం చాలా కేర్ తీసుకుంటూ ఉంటుంది.అందులో భాగంగానే రీసెంట్ గా ఇన్‌స్టాలో అమ్మడు ఓ స్టోరీ పెట్టింది. బ్రెడ్, నూడుల్స్ లాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ చేయాల్సిందేనంటూ పూజా ఓ సెల్ఫీని పోస్ట్ చేసింది. ఆ సెల్ఫీలో పూజా అప్పుడే వర్కవుట్స్ చేసి అలసిపోయి పడుకున్నట్టు కనిపిస్తోంది. పూజా షేర్ చేసిన ఈ సెల్ఫీ స్టోరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.



## హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

### నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ–మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు– నిలబడి చప్పట్లు– కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు.

## ప్రభాస్ కు రుణపడి ఉంటా

### రక్తం పంచుకు పుట్టినవాళ్లే నా పతనం కోరుకుంటున్నారు... : మంచు విష్ణు



నటుడు మంచు విష్ణు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు, పలు ఆసక్తికర విషయాలతో పాటు కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తన చిత్ర ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులు, కొందరి ప్రవర్తన గురించి మాట్లాడుతూ, సొంతవాళ్లే తన పతనం కోరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, అడగ్గానే సాయం చేయడానికి ముందుకొచ్చిన ప్రభాస్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.ఈ సినిమా కోసం ప్రభాస్ చేసిన సహాయాన్ని విష్ణు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈ రోజుల్లో చిన్న స్థాయి నటులు కూడా సరిగ్గా పట్టించుకోరు, సాయం చేయరు. కానీ, అంత పెద్ద స్టార్ అయిన ప్రభాస్ ఎలాంటి గర్వం చూపించకుండా, అడగ్గానే వెంటనే 'కన్నప్ప'లో నటించేందుకు అంగీకరించారు. నా రక్తం పంచుకు పుట్టినవాళ్లే నా పతనం కోరుకుంటున్న ఈ తరుణంలో, ప్రభాస్ నాకు అండగా నిలవడం గొప్ప విషయం. అందుకే ఆయనంటే నాకు చాలా గౌరవం" అని విష్ణు భావోద్వేగంగా పేర్కొన్నారు.'కన్నప్ప' చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారలు కూడా కీలక పాత్రల్లో నటించారని విష్ణు వెల్లడించారు. వారందరూ తనపై ఉన్న అభిమానంతోనే ఈ చిత్రంలో భాగమయ్యారని, వారి సహకారాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని చెప్పారు. సినిమా కోసం చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారని, అద్భుతమైన పనితీరు కనబరిచారని ప్రశంసించారు.

మరోవైపు, 'కన్నప్ప' సినిమాలో కొన్ని లోపాలు ఉన్నాయంటూ కొందరు సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు లేఖలు రాశారని విష్ణు తెలిపారు. "అలాంటి వారిని చూస్తే నాకు నవ్వొస్తుంది. బహుశా వారికి చరిత్ర సరిగ్గా తెలిసి ఉండకపోవచ్చు. మేం ఎంతో పరిశోధన చేసి, చాలా మంది అర్చకులకు సినిమా చూపించి, వారి ఆమోదం పొందిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నాం. అందరూ సినిమా చాలా బాగుందన్నారు" అని విష్ణు వివరించారు.తన తండ్రి మోహన్ బాబు ముఖంలో సంతోషం చూడటమే తనకు అన్నింటికన్నా ముఖ్యమని విష్ణు అన్నారు. ఆయన కోసమే ఈ సినిమాలో చాలా విషయాలను జాగ్రత్తగా చూసుకున్నానని... తన సినిమా విషయంలో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.



## చార్మీ.. చాలా రోజుల తరువాత

టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కనిపించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అనుకోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటున్నారు.